www.cinemaabazar.com

సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | గురువారం 22- ఫిబ్రవరి- 2024

POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE (PRO)
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE

Complete Cinema Package

rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES
URVASI

BEST PRICE

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER
ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM

www.cinemaabazar.com

సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | గురువారం 22- ఫిబ్రవరి- 2024

పవర్‌ఫుల్ పోలీస్ 'భీమా'

గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న రాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకుడు. శ్రీవేంకటేశ్వరా యి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామో హన్ నిర్మిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకానుంది. బుధవారం ఈ సినిమా టైటిల్ సాంగ్ 'గల్లీ సౌండుల్లో' విడుదలైంది. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ స్వరకల్పన చేసిన ఈ పాటను సంతోష్ వెంకీ ఆలపించారు. గోపీచంద్ పాత్ర స్వభావాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది.నేరస్థులను భయపెట్టే ఓ స్ట్రిక్ట్ పోలీసాఫీసర్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తూ మాస్ బీట్‌లో ఈ పాట ఆకట్టుకుంది. ఈ చిత్రంలో గోపీచంద్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపిస్తారని..మాస్, ఫ్యామిలీ, యాక్షన్ అంశాల కలబోతగా సినిమాను తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: స్వామి జె గౌడ, సంగీతం: రవి బస్రూర్, సంభాషణలు: అబ్బూరి మహాంకాళి, దర్శకత్వం: ఏ.హర్ష.

25 లక్షలు ఇచ్చి తనను రిసార్ట్‌కు పిలిపించుకున్నారనే వ్యాఖ్యలపై త్రిష స్పందన

ప్రముఖ హీరోయిన్ త్రిష ఇటీవలి కాలంలో హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఇటీవల అమెపై నటుడు మన్సూర్ అలీ ఖాన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. త్రిషను రేప్ చేసే సీన్ సినిమాలో లేకపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వివాదం కోర్టు వరకు వెళ్లింది. ఇప్పుడు త్రిష మరోసారి వార్తల్లోకి ఎక్కింది. అన్నాడీఎంకే పార్టీకి చెందిన నేత ఏవీ రాజు అమెను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక రాజకీయ నాయకుడు రూ. 25 లక్షలు ఇచ్చి త్రిషను రిసార్ట్‌కు పిలిపించుకున్నారని ఆయన చెప్తున్నట్టు వీడియో క్లిప్ లో ఉంది. ఈ వీడియో ఇప్పుడు తమిళనాట రచ్చ అవుతోంది. ఏవీ రాజాపై తమిళ సినీ ప్రముఖులలో పాటు, పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాజును అన్నాడీఎంకే నాయకత్వం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. దీనిపై త్రిష స్పందిస్తూ... ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఎంతకైనా దిగజారే నీచమైన వ్యక్తులను పదేపదే చూడటం అసహ్యంగా ఉందని ఎక్స్ వేదికగా మండిపడింది. ఇలాంటి వారిని ఉపేక్షించనని... కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపింది. అంతా తన లీగల్ టీమ్ చూసుకుంటుందని చెప్పింది.

ఫిబ్రవరి 23న ప్రపంచ వ్యాప్తంగా "14డేస్ లవ్" విడుదల

సుప్రియ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై హరిబాబు దాసరి నిర్మాతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో.. "నాగరాజు బోడెం" దర్శకత్వంలో నిర్మిం చిన యూత్ ఫుల్ అండ్ కుటుంబ కథా చిత్రం "14 డేస్ లవ్". అత్యధిక థియేటర్లలో విడుదల అవు తున్న ఈ చిత్రంలో మనోజ్ పుట్టూర్, చాందినీ భాగవని హీరో హీరోయిన్లు గా నటిం చారు. రాజా రవీంద్ర, సనా సుమన్ కీలక పాత్రలు పోషిం చగా, అంజలి, ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు..కుటుంబ విలువల్ని కాపాడే ప్రయత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అన్న కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువలున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 23న విడుదల అవుతుంది.

'భూతద్దం భాస్కర్ నారాయణ' యూనిక్ కంటెంట్ తో ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ ని పంచుతుంది: నిర్మాతలు స్నేహాల్, శశిధర్

"భూతద్దం భాస్కర్ నారాయణ' డిటెక్టివ్ థ్రిల్లర్స్‌లో విభిన్నమైన చిత్రం. డిటెక్టివ్ కథను పురాణంలో ముడిపెట్టిన విధానం చాలా కొత్తగా అనిపిస్తుంది' అన్నారు స్నేహాల్, శశి ధర్. వారిద్దరు నిర్మాతలుగా తెరకెక్కించిన ఈ చిత్రంలో శివ కందుకూరి హీరోగా నటించారు. పురుషోత్తం రాజ్ దర్శకుడు. మార్చి 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం నిర్మాతలు స్నేహాల్, శశిధర్ పాత్రికేయులతో పంచుకున్న విశేషాలు.. ఈ సినిమా ప్రేక్షకుడ్ని విస్మయపుడే అద్భుతంగా అనిపించింది. ఈ కథలోని మైథలాజికల్ ఎలిమెంట్స్ ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతాయి. అదే సమయంలో డిటెక్టివ్ పరిశోధన కూడా కొత్తదనంగా అనిపిస్తుంది. గూఢచారి పాత్రలో శివ కందుకూరి అద్భుతంగా ఒదిగిపోయాడు. నేచురల్ పర్‌ఫార్మెన్స్ కనబరిచాడు. బడ్జెట్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అత్యుత్తమ క్వాలిటీతో ఈ సినిమాను తెరకెక్కించాం. ఓటీటీ, ఎనర్స్ బిజినెస్ ఇప్పటికే పూర్తయింది. దిష్టిబొమ్మ నేపథ్యంలో.. ఇళ్ల ముందు దిష్టిబొమ్మను పెట్టుకోవడం ఓ ఆచారంగా వస్తున్నది. అయితే దానివెనకున్న అసలు కథేమిటో చాలా మందికి తెలియదు. ఈ పాయింట్‌కు ఫాంటసీ ఎలిమెంట్‌ను జోడించి దర్శకుడు ఈ సినిమాను అద్యంతం ఉత్కంఠభరితంగా నడిపించాడు. ఇందులో శివ ట్రాన్స్‌సొంగ్ లిరికల్ వీడియో కోసం అత్యాధునిక ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించాం. శ్రీచరణ్ అందించిన బీజీఎమ్ మరో స్థాయిలో ఉంటుంది.

సినీ సామాజికవేత్త విజయ్ వర్మ పాకలపాటి కి విశ్వగురు సేవా పురస్కారం

పురస్కారాన్ని అందించిన హైకోర్టు జడ్జి వేణుగోపాల్ సినీ నిర్మాత గా దర్శకుని గా మరియు వివిధ సామాజిక కార్యక్రమాలలో రాష్ట్ర దేశ స్థాయిలో ఎన్నో ప్రశంసలు పొందిన పిస్ విజయ్ వర్మ పాకలపాటి కి మరో అత్యున్నత పురస్కారం లభించింది. ప్రతిష్టాత్మక విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ గ్రామ స్థాయినుండి ఉభయ తెలుగు రాష్ట్రాలలో తనసంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ వర్మ పాకలపాటి ని విశ్వగురు సేవా పురస్కారంతో సత్కరించిది.హైకోర్టు జడ్జి వేణుగోపాల్ గారు శ్రీ పురస్కారాన్ని అందించి విజయ్ వర్మ ను అభినందించారు .సంస్థ వ్యవస్థాపకులు సత్యబోలు రాంబాబు గారు, రిటైర్డ్ ఐ ఏ ఎస్ లక్ష్మీకాంత్ లు విజయ్ వర్మ అందిస్తున్న తనసంతు సేవలు ఎందరికో ఆదర్శమని కొనియాడారు. అవార్డు గ్రహీత విజయ్ వర్మ పాకలపాటి మాట్లాడుతూ :- సినీ నటులు బ్రహ్మానందం , సినీ నటులు ఆదిత్య ఓం , నారీ సేన వ్యవస్థాపకురాలు లతా బోట్ల , రోటరీ సంస్థ, షిర్డీ సాయి సంస్థాన్ యూ ఎస్ ఏ, రోటేరియన్ సురేన్ వంటి ఎందరో ప్రముఖుల సహకారంతోనే కొన్ని కార్యక్రమాలు చెయ్యగలిగానని , భవిష్యత్ లో దేశ అంతర్జాతీయ సేవా సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని సేవలు అందించనున్నట్లు తెలిపారు. .తన సేవలను గుర్తించి విశిష్ట పురస్కారాన్ని అందించిన సంస్థ వ్యవస్థాపకులు రాంబాబు గారికి అవార్డు గ్రహీత సినీ సామాజిక వేత్త పిస్ విజయ్ వర్మ పాకలపాటి కృతజ్ఞతలు తెలిపారు.